**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 7 అక్టోబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00


## సీఎం రేవంత్‌కు ఒంటెల కాపరి కృతజ్ఞతలు




**మన వార్త** నిర్మల్ జిల్లాకు చెందిన గల్ఫ్ బాధితుడు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు.కువైట్ సౌదీ అరేబియా సరిహద్దులోని ఎడారిలో ఒంటెల కాపరిగా చిత్రహింసలకు గురైన రాథోడ్ నాందేవ్ సీఎం రేవంత్ చొరవతో ఇటీవల రియాద్ నుంచి హైదరాబాద్ కు క్షేమంగా చేరుకున్నాడు. ఈ క్రమంలో మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ లతో పాటు బాధితుడు రాథోడ్ నాందేవ్ తన కుటుంబ సభ్యులతో శనివారం సీఎంని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపాడు. ముధోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ .. ఇంటి పని వీసాపై కువైట్ వెళ్లాడు. అయితే, తన యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరి పని చేయించాడు. ఈ క్రమంలో తన యజమాని నన్ను హింసిస్తున్నాడంటూ సెల్ఫీ వీడియో తీసుకొని ఆగస్టులో సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు చర్యలు తీసుకొని నాందేవ్ ను స్వదేశానికి వచ్చేలా చేశారు.

## బీఆర్ఎస్‌పై మండిపడ్డ మంత్రి సీతక్క




**మన వార్త** బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ మీద బురద జల్లే ప్రయత్నాలు చేస్తోందని పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారంలోని గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్?గా చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గా భాస్కరాచారి, 12 మంది డైరెక్టర్లు, ఇద్దరు ఎక్స్ అఫిషియో మెంబర్లతో మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుంటే ఓర్వలేక.. బీఆర్ఎస్?విష ప్రచారం చేస్తోందన్నారు. పదేండ్లలో రూ.లక్ష కూడా రుణమాఫీ చేయని బీఆర్ఎస్ ఇప్పుడు రైతుల కోసం ధర్నాలు, ఆందోళనలంటూ డ్రామాలు చేస్తోందన్నారు. గడ్డిఅన్నారం మార్కెట్ ను బీఆర్ఎస్ ఆగం చేసిందన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చాక ఫైల్స్?తీసి చూస్తే అన్ని శాఖల్లో అప్పులే కనిపించాయన్నారు.వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్న గడ్డిఅన్నారం మార్కెట్ ను చిన్నదొర రూ.75 లక్షల రెంటు చెల్లించే విధంగా చేశాడని విమర్శించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్?రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ సీఎం అన్ని వర్గాలకు మంచి చేయాలని చూస్తుంటే బీఆర్ఎస్ దుష్ప్రచారం చేసే కార్యక్రమం పెట్టుకుందన్నారు. రోడ్డు డెవలప్?మెంట్?కార్పొరేషన్ చైర్మన్?మల్?రెడ్డి రాంరెడ్డి, ఎమ్మెల్సీలు మల్లేశం, బుగ్గారపు దయానంద్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్?మధుయాష్కీ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మోసాలపై దసరా రోజు చర్చించండి

## మాజీ మంత్రి హరీష్ రావు



**మన వార్త** దసరాకు ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ – బలాయ్ తీసుకుని కాంగ్రెస్ చేసిన మోసాలపై చర్చించాలని యువతకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు నిచ్చారు.గత ఏడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని కోరారు. 'ఎక్స్ వేదికగా ఆదివారం కాంగ్రెస్ పై ఫైర్ అయ్యారు. గ్యారెంటీలు అమలు చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదన్నారు. రుణమాఫీ పూర్తి చేయలేదు..రైతు బంధును నిలిపివేశారు.. రైతు భరోసా దిక్కు లేకుండా పోయింది.. బోనస్‌ను బోగస్ చేశారని మండిపడ్డారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అని..పది నెలలు గడిచాయి అతీగతి లేదన్నారు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారని దుయ్యబట్టారు. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడిక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు కాంగ్రెస్ ద్రోహం చేసిందన్నారు. 'కాంగ్రెస్ ఫెయిల్ తెలంగాణ' అంటూ ట్విట్టర్ లో పేర్కొన్నారు.

### అశ్రునయనాల మధ్య ముగిసిన రాజేంద్రప్రసాద్

## కూతురి అంత్యక్రియలు..!



**మన వార్త** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో హీరోగా, కమెడియన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఇలా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న రాజేంద్రప్రసాద్ బ్రతికుండగా ఏదైతే చూడకూడదు అనుకున్నారో అదే చూసి మరింత కృంగిపోతున్నారు.తన కూతురు ఆలనా పాలనా చూసుకోవాలని , కూతురి పిల్లలతో ఆడుకోవాలని ఎన్నో కలలు కన్న ఆయనకు ఆ కలలన్నీ దూరమయ్యాయని చెప్పాలి. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు నిన్న ఉదయం గుండెపోటుతో మరణించడం ఆయనను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.ముగిసిన రాజేంద్రప్రసాద్ కూతురి అంత్యక్రియలు..సినీ ఇండస్ట్రీలో తన అద్భుతమైన పర్ఫామెన్స్ తో ఎంతోమందిని ఆకట్టుకున్న రాజేంద్రప్రసాద్, ఒక్కసారిగా కూతుర్ని కోల్పోయి కుప్పకూలిపోయారు. కూతురి మరణం జీర్ణించుకోలేకపోతున్న రాజేంద్రప్రసాద్ ను చాలామంది సెలబ్రిటీలు పరామర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా అభిమానులు , సెలబ్రిటీలు , కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి అంత్యక్రియలు ముగిసాయి. కూకట్పల్లి కే.పీ.హెచ్.బీ కాలనీ లోని 7వ ఫేజ్ కైలాస వాసంలో గాయత్రి అంత్యక్రియలు ముగిసాయి. స్వయంగా రాజేంద్రప్రసాద్ కూతురి పాడే మోస్తూ అందరిని కంటతడి పెట్టించేశారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడంలేదన్న హైకోర్టు




**మన వార్త** ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్? రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని కోర్టు ధిక్కరణ కింద ఎందుకు పరిగణించకూడదో చెప్పాలంటూ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, కాళోజీ నారాయణరావు వైద్యవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.సంధ్యకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.కోర్టుకు హామీ ఇచ్చి ఉత్తర్వులను ఉల్లంఘించడంపై కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నిబంధనల ప్రకారం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పిస్తామంటూ ప్రభుత్వం హైకోర్టుకు హామీ ఇచ్చి అమలు చేయకపోవడంపై కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుతో కూడిన బెంచ్? విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. హైకోర్టు ఉత్తర్వులను ఈ మెయిల్ ద్వారా పంపినా ప్రభుత్వం నుంచి స్పందన కరువైందన్నారు. కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిన అధికారులను కోర్టు ధిక్కరణ కింద శిక్షించాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం అధికారులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

## రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. అక్టోబర్ 06. (మన వార్త ప్రతినిధి):**
రాష్ట్ర ప్రభుత్వం మత్సకారుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్వాడ మండలం, ఇబ్రహీంబాద్ కు చెందిన మత్సకారుల సంఘం సభ్యులు హేమ సముద్రంలో చేపలు విడిచే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మత్సకారులు చెరువులు నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, వారికి భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే చెరువులు కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వారు ఎమ్మెల్యే ని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్సకారుల సంఘం అధ్యక్షులు కె.వెంకటయ్య, సభ్యులు ఎర్ర వెంకటయ్య, పి.వెంకటయ్య, ఒన్నాడ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మాజీ ఎంపీపీ పాండు గౌడ్



**గజ్వేల్ అక్టోబర్ 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు గ్రామానికి చెందిన పిట్ల సాయికిరణ్ కు 43500 రూపాయల చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం సహకారం ఉండేలా బాధ్యత తీసుకుంటా



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 6 మన వార్త ప్రతినిధి** :
హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో అత్యధిక అభివృద్ధి చెందుతున్న. జాతీయ రహదారిలో సుచిత్ర కొంపల్లి మేడ్చల్ మరియు షామీర్ పేట ప్రాంతాల వరకు జూబ్లీ బస్ స్టేషన్ నుండి రైల్ మార్గాన్ని పొడిగించాలి. కేంద్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉండేలా బాధ్యత తీసుకుంటా. ఇక్కడి ప్రజల అవసరాల కొరకు మరియు అత్యధికంగా ఐటి ఉద్యోగులు ఉన్న ప్రాంతంగా ఉండడంతో రాకపోకలు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెట్రో మార్గాన్ని పొడిగించే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి అని అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు సంపత్ రెడ్డి. బిజెపి జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు ఎస్. మల్లారెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్దన్ రెడ్డి. మాణిక్ రెడ్డి. కార్యదర్శి భరత్ సింహారెడ్డి. రాజిరెడ్డి సతీష్ రంగంపేట. పత్తి సతీష్. పులి బలరాం. నల్ల జయశంకర్ గౌడ్. శేఖర్ యాదవ్. రామ్ కిరణ్ రెడ్డి. మరియు స్థానికులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతన్నల ఉపాధి కోసం 50 కోట్ల రూపాయలు మంజూరు



**గంభీరావుపేట అక్టోబర్ 6మన వార్త ప్రతినిధి**
మండల కాంగ్రెస్ అధ్యక్షులు యండి హమీద్ అద్వార్యంలో గంభీరావుపేట ప్రధాన కుండలిలోనీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గ నేతన్నల అభ్యుదయం కొసం 50 కొట్ల రూపాయలు కెటాయించిన సందర్భంగా ఈరోజు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు నిధులు నియామకాలు ఈ రాష్ట్ర ప్రజలకు సమకూరుస్తాయని ఆశపడితే దొరపాలన దురాగతానికి పాలుపడి ఈ రాష్ట్ర సంపదను అప్పనంగా దోచుకుని దొరపాలనను 10 సంవత్సరాలుగా ఏలువడి చేసినారు, రాష్ట్ర ప్రజలు దొర అహంకారాన్ని పసిగట్టి శాసనసభ ఎలక్షన్లలో పార్లమెంట్ ఎన్నికల్లో చిచ్చు చిత్తుగా ఓడించి , కాంగ్రెస్ ప్రజాపాలనకు నాంది పలికాలు, అన్ని వర్గాల ప్రజలకు సమన్వయంతో కృషి చేస్తూ ఈరోజు నేతన్నులకు 50 కోట్ల రూపాయలు వెచ్చించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం అని ముమ్మాటికి చెప్పవలసిన పరిస్థితి ఉంది అని, అన్నారు, ఈ సందర్భంగా నేతన్నలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు,ఇట్టి కార్యక్రమంలో హమీద్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ,ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, బిసి అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు మాజీ ఎంపిటిసి పరుశురాములు మాజీ మండల్ వైస్ చైర్మన్ కాశీ రాములు పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్, రాజబోయిన లచ్చయ్య, బంగ్ల రాజు గౌడ్, పిట్ల వెంకటి, అజ్మీర్ భాస్కర్, జంగం రాజులు, గుడికాడి కుమార్, ఎగదండి మహేష్, లక్కం నాంపల్లి, మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం..



**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్...**

**గంభీరావుపేట అక్టోబరు 6 మన వార్త ప్రతినిధి**
కేంద్రంలోని బరిగెల గూడెం కాలనీలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా మంజూరు అయిన సిసి రోడ్డు పనులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే ప్రతి వాడకి సిసి రోడ్ల నిర్మాణం మరియు మురికి కాలువల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు గత 20 సంవత్సరాల నుంచి సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం లేకున్నప్పటికిని ప్రజల అవసరాల దృష్ట్యా ప్రజల యొక్క అభివృద్ధి కోసం గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సిరిసిల్ల నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మంజూరైన నిధుల ద్వారా అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా గంభీరావుపేట గ్రామానికి సంబంధించిన అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని గత పాలకుల చేతిలో నిర్లక్ష్యానికి గురైన మండల కేంద్రాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు ...ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడ పోయిన ప్రభాకర్ కోటలింగం జిల్లా కార్యదర్శి రామచంద్రారెడ్డి మాజీ ఎంపిటిసి పరిసరాల్లో సీనియర్ నాయకులు రాజబోయిన లచ్చయ్య బంగ్లా రాజు నాంపల్లి అక్క పెల్లి బాలయ్య గుడికాడి కుమార్ గంధపు శంకర్ అజ్మీర భాస్కర్ పిట్ల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## వర్గల్ క్షేత్రాన్ని అగ్రగామి గా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం



**-సంపూర్ణ సహకారం అందిస్తున్న దాతలు....**
**-శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు చంద్రశేఖర శర్మ సిద్ధాంతి....**
**గజ్వేల్ అక్టోబర్ 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
దాతలు, భక్తుల సంపూర్ణ సహకారంతోనే ఆలయ అభివృద్ధి సాధ్యపడి%శీ%దని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. ఆదివారం తున్కిమక్త తాజా మాజీ సర్పంచ్ ఎల్క%శీ%టి సంతోష వెంకటేష్ రూ లక్షా 11 వేలు ఆలయ అభివృద్ధి నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు సంతోష వెంకటేష్ దంపతులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ముఖ్యంగా ధార్మిక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా వర్గల్ క్షేత్రాన్ని తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అంతేకాకుండా దినదినాభివృద్ధి చెందుతున్న వర్గల్ క్షేత్రం వద్ద నిత్యం వేదగోష వినిపిస్తుండగా, నిత్యాన్న దానం, సామూహిక అక్షర శ్రీకారం, గోశాల ఏర్పాటు తదితర కార్యక్రమాలు ఆలయ ప్రత్యేకతగా నిలుస్తున్నట్టు చెప్పారు. ఎంతో ప్రాముఖ్యత, విశిష్టత కలిగిన శంభూగిరులపై ఆలయ సముదాయ నిర్మాణం తమ పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రతినిత్యం పండగ వాతావరణం నెలకొంటుండగా, అమ్మవారి క్షేత్ర వైభవం నాలుగు దిశలా వ్యాపించి భక్తుల కొంగుబంగారంగా ఆలయ సముదాయం విలసిల్లుతోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో వర్గల్ క్షేత్రాన్ని అగ్రగామిగా నిలపడమే ఏకైక లక్ష్యమని, గత మూడు దశాబ్దాలుగా వివిధ రకాలుగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ రుణపడి ఉంటుందని వివరించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన సబిత అనిల్ కిషోర్..



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 6 మన వార్త ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ సాయి బృందావన్ కాలనీలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుదర్శన్. చంద్రమౌళి. చందు. షామీ. రాజు. తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**గంభీరావుపేట ,అక్టోబర్ 6 మన వార్త ప్రతినిధి**
ఒంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంఘ భవన ఆవరణలో బతుకమ్మను మహిళలు సామూహికంగా కలిసి పేర్చారు. అనంతరం బతుకమ్మ ఆట ఆడుతూ పాటలు పాడుతూ నమాజ్ చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేశారు.

## సకల విద్యా స్వరూపిణి...



**- శ్రీ విద్యా సరస్వతి మాత...**
**-శ్రీ గౌరీ అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు...**
**గజ్వేల్ అక్టోబర్ 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సకల విద్యలకు సరస్వతి దేవి అధిష్టాన దేవతగా, జ్ఞాన ప్రధాతగా అమ్మవారు ఆదివారం శ్రీ గౌరీ అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శరన్నవరాత్ర మహోత్సవాలు క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్ ప్రముఖ వాస్తు సిద్ధాంతి బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ నేతృత్వంలో వైభవోపేతంగా జరుగుతుండగా, ఈ పర్వదినాల్లో అమ్మవారిని దర్శించుకుంటే బుద్ధి, విజ్ఞానం, చక్కటి విద్య ప్రసాదిస్తుందని, ఆ కుటుంబానికి అంతా మంచే జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకమని సిద్ధాంతి చంద్రశేఖర శర్మ ఉద్ఘోదించారు. కాగా తెల్లవారుజామున వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, గణపతి పూజ, పుణ్యహవాచనము, మహాభిషేకము, కలశ స్థాపన, ఛతుషష్టు పచారపూజ, మూలమంత్ర హవనము, చండీ హెూమము, శ్రీ చక్ర పూజ, చిన్నారులకు అక్షర స్వీకారం, అన్నప్రాసన తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అయితే శరన్నవరాత్ర పర్వదినాలతోపాటు ఆదివారం కలిసి రావడంతో భక్తులు క్షేత్రానికి పోటెత్తగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

## విశ్వమాంగల్య ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఉప్పల్, అక్టోబర్ 06, మన వార్త**
ఉప్పల్ శ్రీ శ్రీ నగర్ లో విశ్వ మాంగల్య సభ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి. తీరొక్క పూలతో, బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలతో మన సంప్రదాయాన్ని చాటారు. ఈ సందర్భంగా సంస్థ యొక్క జాతీయ సహకార మంత్రి శ్రీమతి గాయత్రి జీ లోంట్టే, మహిళలను ఉద్దేశిస్తూ మహిళలు ప్రతి ఇంటిలోనూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాగలరని అన్నారు. ఒక తల్లి తన కుటుంబన్నీ సరైన దిశలో నడిపించినట్టుగానే భారతీయ సంప్రదాయాలు కూడా గౌరవించి రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఎక్కడైనా పూలతో దేవుళ్లను పూజిస్తాం కానీ తెలంగాణలో పువ్వులనే దేవతలాగా కొలిచే గొప్ప సంప్రదాయం ఆచారాలను కొనసాగించాలని కోరారు. త్వరలో జరిగే విశ్వమాంగల్య సభకు మహిళలందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్య నగర్ కార్యదర్శి డాక్టర్ ఆశా జోషి, వరుణి రెడ్డి, కార్యకర్తలు శ్రీమతి దేవి, శ్రీమతి వాణి, శ్రీమతి పద్మ, కుమారి,శ్రీమతి అనిత, శ్రీమతి రాణి, శ్రీమతి గౌరీ, తదితరులు ఈ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.

## మతోన్మాదాన్ని వ్యతిరేకించడమే సీతారాం ఏచూరి ఇచ్చే ఘనమైన నివాళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్6 (మన వార్త ప్రతినిధి**
సీతంపేట గ్రామ శాఖ మహాసభల్లో చిలక వెంకట్రామయ్య గారి అధ్యక్షతన సీతంపేట గ్రామంలో జరిగాయి ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా సిపిఎం జాతీయ కమిటీ సభ్యులు బి వెంకట మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ పాలనలో దేశం మరో 50 ఏళ్ల పాటు వెనుకకు వెళ్లిందని మోడీ ప్రభుత్వంలో మోడీ అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్ పోస్టల్ రైల్వే విమానయనం ప్రైవేటీకరణ జరిగి అనేకమందికి ఉపాధి అవకాశాలు కోల్పోయిన అని బడా కార్పొరేటర్లు ఆదానీలు అంబానీలు విజయ్ మాల్యాలు 7 లక్షల కోట్లు పన్నును బ్యాంకు ఎగనామం పెట్టారని మోడీ ప్రభుత్వం చూసుకుంటుందని అన్నం పెట్టే రైతన్నకు ఈ రోజున మోడీ ప్రభుత్వం మూడు నెలల చట్టాలను తీసుకొచ్చి రైతును కాలగర్భంలో కలపాలని చూసాడని దీనికి వ్యతిరేకంగా ఢిల్లీ రైతాంగ ఉద్యమం 360 రోజులు పాటు సాగిందని మొట్టమొదటిసారిగా ఢిల్లీ రైతాంగ పోరాట ఫలితంగా దిగివచ్చిన మోడీ నల్ల చట్టాలు రద్దుచేసిందని ఈ రోజున జమిలి ఎన్నికలు తీసుకొచ్చి రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తున్నాడని ఈ తరుణంలో సీతారాం ఏచూరి లాంటి ఒక ఉత్తమ పార్లమెంటేరియన్ ఒక మేధావి లేకపోవడం సిపిఎం పార్టీకే కాదు యావత్ భారతదేశానికి నష్టమని మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ లో గాని రైతుబంధు ఇవ్వటంలో గాని కౌలు రైతుకు పండు వేలు ఇస్తానని కూలి బందు 12 వేల రూపాయలు ఇస్తానని బూటక వాగ్దానాలు ఇచ్చారని హైడ్రా పేరుతో ఈ రాష్ట్రాన్ని ఈ రాష్ట్ర ప్రజలను పక్కదో పట్టించే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన ఉందని కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వల్లవిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేక పోరాటమే సీతారాం ఏచూరి కి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ మహాసభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య జిల్లా కమిటీ సభ్యులు కోన్స్రేత్ ధర్మామండల కార్యదర్శి వీర్ల రమేష్ కాత్రాల తిరుపతిరావు భూక్య శంకర్ భాను తీరు గనమల భాస్కర్ ఎర్ల సత్యం చిలక వెంకటనారాయణ కొండపల్లి సాయి బానోత్ శారద కొండపల్లి రంగయ్య చిలకా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు

## రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**అక్టోబర్ 6 మన వార్త ప్రతినిధి**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో శరన్నవరాత్రి మహోత్సవాలలో అమ్మవారి అలంకారాలలో నాల్గవ రోజు శ్రీ రాజరాజేశ్వరీదేవి రూపంలో భక్తులకు దర్శనమివ్వడం జరిగింది.

సకల భువన బ్రహ్మాండాలకు రాజరాజేశ్వరీ దేవి ఆరాధ్య దేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలోపూజలందుకుంటుంది. ఈదేవినిఅపరాజితాదేవి"గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది. రాజరాజేశ్వరి స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. పరమేశ్వరుడి అంకం అమ్మకు ఆసనం. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. దేవాలయం లో ఉదయం నుండి ప్రాతః కాల పూజలతో మొదలుకొని అభిషేకము, ప్రత్యేక అలంకరణ గావించి దంపతులచే రెండు పర్యాయాలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది. కుంకుమార్చన లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా, లలితా సహస్ర నామాలు మరియు వేద పండితులచే వేద పఠనం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా తల్లోజు ఆచారి హాజరయ్యి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక వినోద కార్యక్రమాలు, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ మరియు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్ మరియు ఆర్యవైశ్య సంఘం , వాసవి క్లబ్, అవోప మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## రజక సంఘం నాయకుల చేయూత..



**శంకరపట్నం,అక్టోబర్ 06(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల రజక సంఘం నాయకులు ఆదివారం తోటి రజక సంఘం కుటుంబానికి చేయూతనందించారు. తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు కాల్వ మధుబాబు సతీమణి సుమలత ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శంకరపట్నం మండలం రజక సంఘ నాయకులు పరామర్శించి సభ్యుల సహకారంతో బాధిత కుటుంబానికి రూ..15,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి, రజక సంఘం మానకొండూర్ నియోజకవర్గం ఇన్చార్జి నాంపెల్లి శంకరయ్య, నాయకులు,కల్లేపెల్లి క్రాంతి, రాసమల్ల శ్రీనివాస్,కల్లేపెల్లి కిరణ్, రాసమల్ల రాజు,కల్లేపెల్లి కుమార్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.


## చిలక రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన వనమా రాఘవేంద్రరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 6 (మన వార్త ప్రతినిధి)**

సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలక రెడ్డి గారి కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావుమాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారు ఎన్నో సేవా కార్యక్రమాల లో పాల్గొన్నారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రెడ్డం తులసి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా రైతు సమన్వయ మండల అధ్యక్షులు పెద్ద మల్ల నరేంద్ర ప్రసాద్ ఎంపిటిసి శోభ రాణి కౌన్సిలర్ అంబుల వేణు శ్యామ్ సుందర్ రెడ్డి గూగుల్ నెహ్రూ బానోతు లక్ష్మణ్ నున్న వెంకన్న వేములపల్లి సత్యనారాయణ డాక్టర్ సాంబ కత్తి బాలకృష్ణ మాసిన శ్రీకాంత్ సంగు యాలాద్రి బ్రహ్మానంద రెడ్డి గొలుసుల నరసింహారావు ఉబనపల్లి ప్రసాద్ గరిక వెంకటనారాయణ గురువారెడ్డి హరీష్ రెడ్డి అశోక్ బొందుల శ్రీధర్ తదితరులు పాల్గొని నివలుఅర్పించినారు.

## చెంగిచెర్లలో ఘనంగా శ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయం శిఖర ప్రతిష్ఠ మహోత్సవం



**మేడిపల్లి, అక్టోబర్ 06, మన వార్త**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల 2వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం పై కలశం ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట మహోత్సవం డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ దంపతులు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం పై కలశం ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త లక్ష్మి రవి గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం నిర్మించి నేడు దేవాలయం పై కలశం ప్రతిష్ట మరియు శిఖర ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆ నల్ల పోచమ్మ తల్లి దయవలన మా బోడుప్పల్ కార్పొరేషన్ లోని ప్రజలకు మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ కాలనీ వాసులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం..

**కరీంనగర్, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):**

ఛత్రపతి శివాజి యూత్ జ్యోతినగర్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఛత్రపతి శివాజి యూత్ అధ్యక్షులు గడమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జ్యోతీనగర్ లో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్ఎల్సి టి.సంతోష్ కుమార్ పాల్గొన్నారు. కళ్యాణానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ దంపతులు మంకమ్మతోట హనుమను దేవాలయం నుండి ఊరేగింపుగా వచ్చి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లొ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి భక్తిని చాటుకుంటూ కళ్యాణం తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల బాబ్జి , వాయిల రాజ్ కుమార్ , సాయి , విష్ణు మరియు దుర్గామాత భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా నామినేషన్ వేసిన కట్కూరి శ్రీనివాస్



**వేములవాడ అక్టోబర్ 06 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా కట్కూరి శ్రీనివాస్ నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ అనంతరం కట్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా 13 మండలాలు ఆర్య వైశ్యులు మరియు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి కౌన్సిల్ మెంబర్స్ తమకు మద్దతు తెలుపగలరని తెలియజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా తనను గెలిపించినట్లయితే ఆర్యవైశ్యుల అందరికీ అండగా నిలబడతానని ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా అందులో ముందు ఉంటానని ఆర్యవైశ్య బీద కుటుంబాలకు ఇండ్లు కూడా తన వంతుగా చర్చించి ఇండ్లు లేని కుటుంబాలకు ఇండ్లు వచ్చేలా చేపిస్తానని మరియు ఆర్యవైశ్యులకు ఆపద్బాంధవుల ముందు ఉంటానని సిరిసిల్ల ఆర్యవైశ్య భవన్ లో పేర్కొనడం జరిగింది. ఆర్యవైశ్యులు అందరూ తమకు మద్దతు తెలుపగలరని ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా చేపడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కు మెట్రోను విస్తరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం



**మన వార్త ప్రతినిధి అక్టోబర్ 6 ఆదివారం మేడ్చల్ జిల్లా**

ఎమ్మెల్యే కెపి. వివేకానంద్. ఆదివారం మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్పా స్వార్థ రాజకీయాల కోసం కాదు, ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ భూములను పోగుచేసి వ్యాపారం చేస్తూ తమ స్వార్థ రాజకీయాల కోసం కుత్బుల్లాపూర్, మేడ్చల్ ప్రజలను విస్మరిస్తున్నారు. చెరువుల పరిరక్షణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటుచేసిన హైడ్రా, మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇల్లా కూల్చివేత, ఫోర్త్ సిటీ పేరుతో ఊహల నగరానికి నిధుల కేటాయింపు వంటి నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నిర్ణయాల వెనుక ముఖ్యమంత్రి అనుభవ రాహిత్యం, అవగాహన లేమి స్పష్టంగా కనపడుతుంది. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతినిత్యం కోర్టులు మొట్టికాయలు వేస్తూనే ఉన్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మేడ్చల్ కు మెట్రోను ప్రతిపాదిస్తూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సర్వే సంస్థలకు పనులు అప్ప చెప్పడం, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో మేడ్చల్ మెట్రో పనులను విస్మరించడంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. మాకు న్యాయబద్ధంగా రావాల్సిన మేడ్చల్ మెట్రో ను సాధించి తీరుతాం. ఉత్తర తెలంగాణకు నగరానికి కనెక్టివిటీగా ఉన్న జాతీయ రహదారి 44 లో మేడ్చల్ ప్రాంతం గుండా నిత్యం నిజామాబాద్, కరీంనగర్, ప్రాంతాలకు మంత్రులు ప్రయాణిస్తూ ఉంటారు. మేడ్చల్ కు మెట్రో ను విస్తరించకుంటే ఈ మార్గంలో అడ్డుకొని తీరుతాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా నామినేషన్ వేసిన సిద్ధంశెట్టి వేణు



**వేములవాడ అక్టోబర్ 06 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా సిద్ధంశెట్టి వేణు నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ అనంతరం సిద్ధంశెట్టి వేణు మాట్లాడుతూ వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు తమకు మద్దతు తెలుపగలరని తెలియజేశారు. వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా తనను గెలిపించినట్లయితే ఆర్యవైశ్యుల అందరికీ అండగా నిలబడతానని ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా ముందు ఉంటానని ఆర్యవైశ్య బీద కుటుంబాలకు ఇండ్లు కూడా తన వంతుగా చర్చించి ఇండ్లు లేని కుటుంబాలకు ఇండ్లు వచ్చేలా చేపిస్తానని మరియు ఆర్యవైశ్యులకు ఆపద్బాంధవుల ముందు ఉంటానని వేములవాడ పట్టణ ఆర్యవైశ్యులు అందరూ తమకు మద్దతు తెలుపగలరని ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా చేపడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు తాటికొండ రాంబాబు , పట్టణ ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ నరాల శ్రీనివాస్, చీకటిమల్ల వెంకటేష, కట్కూరి సంతోష్, ఉప్పలంచ సత్యనారాయణ,గంప రమేష్, రాచకొండ రాజశేఖర్,కమటాల ఓంకార్, కటకం వేణు, సిద్ధంశెట్టి నర్సయ్య, నరాల శ్రీధర్ ,బండ వేణు, బుస్స విజయ్, బుస్స శీను, పెద్ది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**గంభీరావుపేట అక్టోబర్ 6 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రం లోని మా అనాథ వృద్ధాశ్రమం లో పిట్లం గ్రామానికి చెందిన.. కంచం నర్సింలు 70వ జన్మదినం సందర్భంగా ఆశ్రమం లోని వృద్ధులకు దుస్తులు దుప్పట్లు పంపిణి చేసి అనంతరం అన్నదానం చేశారు. వారి వెంట పిట్లం గ్రామానికి చెందిన బంధువులు మరియు మా ఆశ్రమ నిర్వాహకులు.. శ్రీ మల్లుగారి నర్సాగౌడ్ గారు పాల్గొన్నారు.

## అక్రమంగా చెరువు కట్టపై చెట్ల తొలగింపు..




**-ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు...**

**వీణవంక, అక్టోబర్ 06 (మన వార్త ప్రతినిధి) :**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో చెట్లను నరికి ప్రకృతి విధ్వంసానికి పునుకున్నారు. ఒకవైపు ఎంతో ప్రతిష్టాత్మకంగా పర్యావరణ సమతుల్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామ గ్రామాన నర్సరీ ఏర్పాటు చేసి, బృహత్తరమైన చెట్ల పెంపకాన్ని చేపడుతుంటే, బేతిగల్ గ్రామంలో మాత్రం గ్రామపంచాయతీ అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, పై అధికారులకు తెలియకుండా, మూకుమ్మడిగా ఊర చెరువు కట్ట పైనున్న చెట్లను తొలగించి, సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% శనివారం చెరువు కట్ట పై గుట్టు చప్పుడు కాకుండా చెట్లను తొలగించి ట్రాక్టర్ సహాయంతో ఒక లోడును తరలించగా, ఆదివారం కూడా ట్రాక్టర్ లో మరో లోడ్ చేసి అక్రమంగా తరలిస్తుండగా, గ్రామస్తులు ఆ విషయాన్నీ జిల్లా నీటిపారుదల శాఖ డిఈఈ రవీందర్ కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అయన ఇరిగేషన్ కు సంబంధించిన ముగ్గురు లష్కర్ లను పంపించగా అప్పటికే కింద కలపను అన్లోడ్ చేసి పరారయ్యారు. అయితే కారోబార్ దగ్గర ఉండి కలపను నరికివేయించడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ తతంగమంతా స్పెషల్ ఆఫీసర్ కి తెలియకుండా చేయడంపై స్పెషల్ అఫిసర్ కరణ్ కుమార్ సైతం జీపీ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కలప నరికివేతకు భారీ మొత్తంలో చేతులు మారినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే మండలంలోని పలు గ్రామాలలో చెరువు కట్టలపై ఉన్న చెట్లను నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యక్తులు తొలగించినట్లయితే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోబడతాయని డిఈ రవీందర్ హెచ్చరించారు. సోమవారం బేతిగల్ లో క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతామని ఆయన తెలిపారు.

## అనారోగ్యంతో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం సాయం



**-మల్లారెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్..**

**హసనపర్తి అక్టోబర్ 6(మనవార్త ప్రతినిధి కోడెపాక (శ్రీకాంత్):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వక్కల ఉప్పలమ్మ మరియు వక్కల సమ్మయ్య కుక్కమూడి ప్రమీల ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది వారికి ఆర్థిక సాయం 1.50 క్వింటన్ యాభై కిలోల బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్ మాట్లాడుతూ వారి కుటుంబనికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి వారి ఆత్మకి శాంతి చే కూర్చాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి పల్లె గ్రామ యూత్ నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రశంసా పత్రం అందజేత...



**శంకరపట్నం,అక్టోబర్ 06(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

తెలంగాణ ఉద్యమ సమయంలో శంకరపట్నం మండలం టీజేఏసి చైర్మన్ గా వ్యవహరించి చురుకుగా ఉద్యమంలో పాల్గొన్నందుకు మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ గ్రామానికి చెందిన శ్రీనివాసరావు దేశ్ ముఖ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆహార భద్రత సలహాదారులు ఓరుగంటి ఆనంద్ ఆదివారం శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తనకు సన్మానం చేసిన ప్రముఖులకు శ్రీనివాసరావు దేశ్ ముఖ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఉద్యమకాల ఫోరం జిల్లా అధ్యక్షుడు కనకం కుమార స్వామి, ఉద్యమకారులు జంగల్లపల్లి కుమార్,కనకం సాగర్,నాటి ఉద్యమకారులు కళాకారులు పాల్గొన్నారు.

## సామాన్యుడికి దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు ఏకంగా కిలో రు100కు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 6 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో పేద,మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగాఅవాక్కవుతున్నారు. కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టి చేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అనిఆశగాఎదురుచూస్తున్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఊరుకొండపేటగుట్టలనుకాపాడేబాధ్యతఅందరిపై ఉంది



**అక్టోబర్ 6 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి సీఐ నాగార్జున ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలో పవిత్రమైన ఆంజనేయ స్వామి గుట్ట ఉంది. అలాగే మిషన్ భగీరథ పైపులు ట్యాంకులుఉన్నాయి. ఈగుట్టకు ఎలాంటి పర్మిషన్లు తీసుకోకుండా అక్రమంగా కడీలు రాళ్లు టాక్టర్ల ద్వారాకొడుతున్నారు. చుట్టుపక్కల రైతన్నలకుభారీనష్టంకలుగు తుందని. ఆంజనేయ స్వామి గుట్టను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుట్ట పైన ఎలాంటి అనుమతుల్లేకుండా అక్రమ పనులు అక్రమ రవాణ చెయ్యకూడదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. కల్వకుర్తి సీఐ నాగార్జునకు పబ్లిక్ మీటింగ్ లో నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఫోన్ చేసి చెప్పడం జరిగింది. గుట్ట పైన ఏమైనా అక్రమ పనులు చేసే ఎంతటి వారైనా సరే తక్షణమేచట్టబద్ధమైనచర్యలుతీసుకోవాలని సిఐ నాగార్జునను వివరించడం జరిగింది. ఈరోజు ఊరుకొండ పేట హనుమండ్ల గుట్ట పైనతిరుమణి రవి గౌడ్. శ్రీశైలం గౌడ్. హనుమాన్ల గుట్ట పైన అక్రమ రాళ్లు కడులు తీస్తున్నారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండాఅక్రమంగా రాళ్లు కొట్టడం కడీలు తీయడం చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న సీఐనాగార్జున ఊరుకొండ ఎస్సై వీరబాబు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న మూడు టాక్టర్లను ఉరుకొండ పోలీస్ స్టేషన్ తరలించి సీజ్ చేయడం జరిగింది. గుట్ట పైన ఎలాంటి అక్రమ పనులు చేసిన చట్టపరమైన చర్యలు ఉంటాయని సీఐ నాగార్జున. ఎస్సై వీరబాబు తెలిపారు.

## వేములవాడ రాజన్న భక్తులతో ఆలయ ఈవో మాట మంతి



**వేములవాడ అక్టోబర్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చి దర్శనం చేసుకున్న భక్తులతో ఆదివారం ఆలయ ఈవో వినోద్ రెడ్డి మాట్లాడారు. దర్శనం ఎలా జరిగింది ఎక్కడి నుంచి వచ్చారని తెలుకున్నారు. ఈవో క్షేత్రస్థాయిలో క్యూలైన్లతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ.. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తంహొచేస్తున్నారు.

## విస్తృత స్థాయిలో బీ జె పి సభ్యత్వ నమోదు..



**జమ్మికుంట, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ బిజెపి ఆన్లైన్ సభ్యత్వం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మాచినపల్లి గ్రామంలోని 191, 192 ,193 పోలింగ్ బూతుల్లో శక్తి కేంద్ర ఇన్చార్జి దొంతరవీణ రమేష్ ఆధ్వర్యంలో నాయకులు బండారి తిరుపతి యాదవ్, పోలింగ్ అధ్యక్షులు పొలసాని సంపత్ రావు , సాంబమూర్తి, గాండ్ల శ్రీనివాస్ లు ఇంటింటా సభ్యత్వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటనలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, సభ్యత్వం కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్ , మరియు నాయకులు అప్పని రాజు, ఇటుకల రవి , బండారి బాలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



**-అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి.**

**జమ్మికుంట, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):**

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓటరు నమోదు పై అవగాహన కల్పించారు రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ పరిధిలోని 4 ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువతకు తన సొంత ఖర్చుతో ఒక వృత్తి నైపుణ్య కేంద్రం తో పాటు పోటీ పరీక్షలకు సిదమవుతూన్న వారికి ఉచిత శిక్షణతో పాటు లైబ్రరీ కృషిచేస్తానని అన్నారు. చదువుకున్న ప్రతి-ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రతి ఒక్కరికి బాసటగా నిలిచి వారి పక్షాన పోరాడుతానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ( కే జీ బీ వి) లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ( ఎం టి ఎస్)అమలుచేసి వేతనాలు ఇవ్వాలని ఉపాధ్యాయుల డిమాండ్ ఉందని ..వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన పిఆర్సి అమలు ,డిఏ పెంపు ,ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు,తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరు మారేనా...



**-అక్రమ ఇసుక రవాణా ఆగేనా..**

**-యదేచ్ఛగా ఇసుక రవాణా, జీతాల కోసమే పని చేస్తున్న అధికారులు....**

**-అక్రమ ఇసుక రవాణాను ఆపే అధికారే లేడా..**

**(బూర్గంపాడు/మనవార్త,06 అక్టోబర్,24)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాజరుగుతోంది. అక్రమ ఇసుక రవాణాకు అడ్డాలుగా బుడ్డగూడెం, ఉప్పుసాక, కిన్నెరసాని పరివాహక ప్రాంతాలు మారుమూల గ్రామాలు కావడంతో కొంతమంది ఆకతాయి మూకలు ఇదే అదునుగా భావించి రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తూఅందిన కాడికి దండుకుంటూ జేబులు నింపుకుంటున్న వైనం. ఇంత జరుగుతున్న అధికారులకు పట్టదా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. క్రింది స్థాయి వ్యక్తులు అక్రమ ఇసుక రవాణా దారులకు సమాచారం ఇవ్వడంతో చిక్కడు దొరకడు అనే రీతిలో ట్రాక్టర్ యజమానులు. వ్యూహాలకే పరిమితమై, కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఆనాలుగు గోడలకే పరిమితం అవుతున్న అధికారులు. అక్రమ ఇసుక రవాణాదారుల పైశాచిక ఆనందానికి బలవుతున్న రైతన్నలు కిన్నెరసాని ఒడ్డున వ్యవసాయ బోర్లు మరియు ఎత్తిపోతల పథకం మోటర్లకు నీళ్లు అందక రైతన్నలు జెసిబిల సహాయంతో నీటి కాలువాలు తీపించుకుంటూ ఎండిపోతున్న పంట పొలాలను రక్షించేందుకు నానా ఇబ్బందులు పడుతున్న తీరు వర్ణాతీతం. రైతన్నల గోడు ఎవరికి పట్టదా.! అక్రమ ఇసుక రవాణాతో భూగర్భ జలాలు అట్టడుగుతుంటే ఇవేవీ అధికారులకు పట్టవా! జీతాల కోసమే పనిచేస్తున్న అధికారుల తీరు మారదా! ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుతున్నారు.

## కనుమరుగవుతున్న ఎదుళ్ల వాగు ఇసుక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 6(మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంహరిజనవాడ శివారు ఎద్దుళ్ల వాగు లోఇసుక కనుమరుగైపోతుంది ఉత్తర కాశీగా పేరుగాంచిన ఈ వాగు ఆక్రమణకు గురి కావడమే కాక వర్షం వస్తే చాలు ఈ వాగులోఉన్న ఇసుకను జెసిబి యంత్రాల సహాయంతోఇసుకను తోడుటు మేటలుగా ఏర్పాటు చేసి ట్రాక్టర్లతో మోసుకుపోతున్న వైనం ఈ వాగు ఎంతోమంది ట్రాక్టర్ల యజమానులకు కాసుల వర్షం కురిపించింది అంటే నమ్మరువర్షం వచ్చిందంటే చాలు ఈ వాగు పరిసర ప్రాంతాల్లో అనేకమంది ట్రాక్టర్ యజమానులు వాగు లో ఎక్కడెక్కడ ఇసుక మేటలు వేస్తుందో గమనించి రాత్రులు ట్రా క్టర్లను నియమించి ముందుగానే సుజాతనగర్లో ఏఏ ప్రాంతాల్లో వెంచర్లు వేస్తున్నారు ఎవరికి ఎంత ఇసుకవసరమో గమనించి వారి దగ్గర భజాన రూపంలో లక్షలు తీసుకొని రాత్రులకి రాత్రులు డాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న వైనం చూచి చూడనట్టు అధికారుల తీరు ఇకనైనా ఇసుక దందాను ఆపకపోతే భూగర్భ జలాలు ఎండిపోయే అవకాశం ఉందని రాబోయే తరాలకు భూగర్భ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందని ఒక సామాన్యుడు ఒక బస్తా ఇసుక దొరకడం కూడా కష్టంగా ఉంది ఇకనైనా ఇసుక రవాణాలను ఆపి వాగుల్ని కాపాడవలసిందిగా సుజాతనగర్ గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

## అ 'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**హుజురాబాద్, అక్టోబర్ 06( మన వార్త ప్రతినిధి):**

అపురూపమైన ఆ రోజులెంతో అమూల్యమైనవి. 25 వసంతాల వెనుక దాగిన ఆత్మీయత నేడు ఆహ్వానిస్తోంది. స్నేహపరిమళాలతో ఆనందంగా. పసి ప్రాయపు జీవన ఉషోదయపు వాకిళ్ళలో జ్ఞాన బీజాలెన్నో చల్లుతూ అక్షరాల ఆలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు. చిన్ననాటి స్నేహితులు. ఒకేచోట చదువుకుని పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఆదివారం స్థానిక హుజురాబాద్ పట్టణంలోని నవ భారతి విద్యాలయంలో ఘనంగా " పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" 1998 - 1999 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హుజురాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అలాగే విద్యార్థులు కూడా ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సభ విజయవంతం కావడానికి విద్యార్థి సాయిరి రవికుమార్ చాలా శ్రమ పడ్డాడని, విద్యార్థిని, విద్యార్థులు ఎక్కడో నలుమూలగా ఉండే వారిని ఏకీకృతం చేసి వారి సమాచారాన్ని సేకరించి ఒక వేదిక మీద ఏర్పాటుకు కృషి చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి రమణారెడ్డి, లింగారావు, శ్రీనివాస్ రెడ్డి, మొండయ్య, విడపు శ్రీనివాస్, కామారపు శ్రీనివాస్, డింగరి సుప్రసన్న కుమార్, కుడికాల సురేష్, అజ్మత్ అలీ, మాడిశెట్టి వీరన్న, కేసరి మధుకర్ రావు, రాజిరెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులుగా అట్ట హాసంగా నామినేషన్ వేసిన దశరథం



**వేములవాడ అక్టోబర్ 06 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష స్థానానికి వేములవాడ కు చెందిన బుస్సా దశరథం ఆదివారం రోజున నామినేషన్ వేయడం జరిగింది, ఉదయం తన అనుచరులతో భారీ కాన్వాయ్ ద్వారా 50 వాహనాలలో సుమారు 300 మంది అనుచరులు, సభ్యుల సహకారం తో జిల్లా కేంద్రం లోని సిరిసిల్ల ఆర్య వైశ్య భవన్ లో తెలంగాణా రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేయడం జరిగింది, రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వర్లు అభ్యర్థి నామినేషన్ పత్రాలు, బలపరిచిన వ్యక్తి మరియు ఆమోదించిన వ్యక్తుల కాగితాలు పూర్తి తనిఖీ చేసి వాటిని ఆమోదించడం జరిగింది, ఇందు మూలంగా జిల్లా అభ్యర్థి బుస్సా దశరథం మాట్లాడుతూ తన నామినేషన్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేశారు. తనను అధిక మెజారిటీ తో తనను గెలిపించాలని, తనను జిల్లా అధ్యక్షులు గా ఎన్నుకుంటే తెలంగాణా రాష్ట్రం లో రాజన్న సిరిసిల్ల జిల్లా ను ప్రథమ స్థానం లో ఉంచుతానని, పేద ఆర్య వైశ్య మహిళను, వృద్ధులను, నిరుద్యోగ యువకులను అన్ని రకాలు గా ఆదుకుంటానని అన్నారు, ఈ కార్యక్రమం లో ఎన్నికల పరిశీలకుల తో పాటు జిల్లా అధ్యక్షులు అల్లాడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు కటుకం సత్తయ్య, వేములవాడ ఆర్య వైశ్య వాసవి నిత్యన్న సత్రం అధ్యక్షులు బుస్సా శ్రీనివాస్, చీకోటి శ్రీహరి, కటుకం కిషన్, చీకోటి నరహరి,మాడిశెట్టి ఆనందం, ప్రభాకర్, చిదురాల రవి, కటుకం జనార్ధన్, చేపూరి రవీందర్, నల్ల ప్రభాకర్, పైడి శ్రీనివాస్, చీకోటి అశోక్, కముటాల హన్మాండ్లు, చిట్టిమల్ల రాజు, కొమురవెల్లి శ్రీనివాస్, చీకోటి ముక్తి, కోటగిరి రాము, తాటికొండ రాంబాబు, దైత కుమార్, బుస్సా కిరణ్, బుస్సా చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.